నేడు ఆర్‌వో, పీఆర్‌వోలకు ఎన్నికల శిక్షణ

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం 10 గంటలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఆర్‌వో, పీఆర్‌వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో నియమించిన రిటర్నింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమాలు, పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పరిశ్రమ పరార్

- బోధన్‌కు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ
- అక్కడే ఏర్పాటుకు సన్నాహాలు
- భూసేకరణ కోసం కంపెనీ ప్రయత్నాలు
- నిజామాబాద్, నిర్మల్ జిల్లాల రైతులకు అనుకూలమని ప్రచారం
- జిల్లా రైతులకు భారం కానున్న రవాణా చార్జీలు



పాక్‌పట్ల గ్రామ సమీపంలో నిర్మించ తలపెట్టిన ఫ్యాక్టరీ కోసం కొనుగోలు చేసిన భూమి

ముచ్చటగా మూడో ఫ్యాక్టరీ.. జిల్లా నుంచి తరలిపోతుంది. బాసరలో ఫుడ్‌ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ బెల్లంపల్లి ప్రాంతానికి తరలిపోగా, ఇథనల్ ఫ్యాక్టరీని ఇక్కడి రైతులే వద్దన్నారు. ప్రస్తుతం సోన్ మండలం పాక్‌పట్ల గ్రామ సమీపంలో నిర్మించతలపెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ బోధన్‌కు తరలనుంది. దీంతో జిల్లాకు ఫ్యాక్టరీల ఏర్పాటు కలగానే మిగిలిపోతుందని యువకులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్మల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని సోన్ మండలం పాక్‌పట్ల గ్రామ సమీపంలో నిర్మించ తలపెట్టిన ఆయిల్ పామ్‌ఫ్యాక్టరీ బోధన్‌కు తరలనుంది. నిర్మల్‌లో ఇరిగేషన్ శాఖ బ్రేక్‌వేయడంతో ఆ ఫ్యాక్టరీని నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి వద్ద నిర్మించేందుకు సంబంధిత కంపెనీ రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పాక్‌పట్ల గ్రామంలో ఈ ఫ్యాక్టరీని నిర్మించేందుకు నిన్న మొన్నటి వరకు ప్రీ యూనిక్ కంపెనీ అన్ని రకాల ప్రయత్నాలు చేసింది. అయితే ఈ ఫ్యాక్టరీ నిర్మించే స్థలం గోదావరి పరివాహక ప్రాంతానికి సంబంధించి ఫ్లడ్‌లెవెల్ పరిధిలో ఉన్న కారణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీ చేయలేదు. ఇప్పటికే ఈ ఫ్యాక్టరీకి పొల్యూషన్ బోర్డ్‌తో పాటు ఇతర అన్ని రకాల అనుమతులు లభించినప్పటికీ ఇరిగేషన్ శాఖ నుంచి మాత్రం అనుమతి జారీ కాలేదు. దీంతో ఏడాదిన్నర కాలం నుంచి ఈ పరిశ్రమ పనులు మొదలు కాలేదు. గోదావరి నది ఫ్లడ్ లెవెల్ పరిధిలో పరిశ్రమ నిర్మాణ స్థలం ఉన్న కారణంగా ఇక భవిష్యత్తులో కూడా ఈ పరిశ్రమకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసీ జారీ కావడం సాధ్యం కాదు. దీంతో ఈ పరిశ్రమ యాజమాన్యమైన ప్రీ యూ నిక్ కంపెనీ ప్రత్యామ్నాయ స్థల అన్వేషణలో బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి గ్రామం వద్ద ఈ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. దీంతో నిర్మల్‌లో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం లేనట్లేనని చెబుతున్నారు.



ఆయిల్‌పామ్ పంట

బోధన్ లోని ఎడపల్లి వద్ద...

మొదట నిర్మల్‌లోని పాక్‌పట్ల వద్ద ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. దీంతో పొల్యూషన్ బోర్డు అలాగే పరిశ్రమల శాఖ నుంచి ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు లభించాయి. ఈ అనుమతులు లభించడంతో అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. అయితే ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం నది పరివాహక ప్రాంతంలో ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో ఇరిగేషన్ శాఖ ఈ స్థలంపై సర్వే చేపట్టింది. తమ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఈ స్థలం గోదావరి నది ఫ్లడ్ లెవెల్ పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ శాఖ ఎన్‌వోసీని జారీ చేయలేదు. అలాగే ఈ ప్రాంతంలో పరిశ్రమను నిర్మించవద్దని కంపెనీ యాజమాన్యానికి నోటీసులు జారీచేసింది. కాగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మూడు దశల వారీగా దాదాపు పదివేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట సాగు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే మొత్తం పదివేల ఎకరాల సాగుకు గాను మొదటిదశ కింద 1400ల ఎకరాలలో సాగుచేసిన పంట దిగుబడి ఇప్పటికే చేతికొస్తుంది. పంట దిగుబడులు మొదలు కావడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రీ యూనియక్ కంపెనీ యాజమాన్యం ప్రాథమికంగా రెండు చోట్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. మరో ఎనిమిది చోట్ల కూడా ఈ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే తమ ప్రోత్సాహంతో నిర్మల్, నిజామాబాద్ జిల్లాలో రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా మరింత మంది రైతులు ఈ పంటను సాగు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా ఇదే ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రీ యూనిక్ కంపెనీ నిర్ణయానికి వచ్చింది. బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి వద్ద ఈ పరిశ్రమను నిర్మిస్తే రవాణా ఇతర ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రీ యూనిక్ కంపెనీ భావిస్తోంది.



ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్న రైతులు

కలగానే పరిశ్రమల ఏర్పాటు....

కాగా నిర్మల్ జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు కలగానే మిగిలిపోనుందంటున్నారు. బాసర ప్రాంతంలో గోదావరి బ్యాక్ వాటర్ భూములను లక్ష్యంగా చేసుకొని అప్పట్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ పలు కారణాలతో ఆ పరిశ్రమను బెల్లంపల్లి ప్రాంతానికి కేటాయించారు. ఈ పరిశ్రమ కోసం దాదాపు 600ల ఎకరాల భూమిని సైతం ప్రభుత్వం సేకరించిది. అలాగే కొద్ది రోజుల క్రితం నిర్మల్ నియోజకవర్గంలో ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చే సేందుకు అన్ని రకా ల చర్యలు పూర్తయినప్పటికీ అక్కడి రైతులు ఈ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవడంతో ఆ పరిశ్రమ నిర్మాణ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో పాటు సోన్ మండలం పాక్‌పట్ల వద్ద కూడా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నిర్మించాలని తలపెట్టినప్పటికీ రాజకీయ కారణాలతో పాటు పలు సాంకేతిక కారణాల వల్ల ఈ పరిశ్రమ కూడా జిల్లా నుంచి తరలిపోనున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పరిశ్రమను బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి మండలానికి తరలిస్తున్నట్లు తెలిసింది.

ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఇక్కడే ఏర్పాటు చేస్తాం...



- బీవీ రమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, నిర్మల్

జిల్లాలో నిర్మించ తలపెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాకు తరలిపోనున్నదని జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదు. సోన్ మండలం పాక్‌పట్ల వద్ద మొదట నిర్మించాలనుకున్న ప్రాంతంలో కాకుండా మరోచోట ఫ్యాక్టరీని నిర్మించేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పది వేలకు పైగా ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు అవుతుండగా, దాదాపు 1700 ఎకరాలలో పంట దిగుబడులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోనే ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే రైతులకు మేలు జరుగుతుందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే స్థలాన్ని ఎంపిక చేసి ఫ్యాక్టరీ పనులు ప్రారంభమయ్యేలా చేస్తాం.

ఆయిల్‌పామ్ పరిశ్రమ తరలిస్తే ఉద్యమం...



- ఎలాల చిన్నారెడ్డి, రైతు, గుండంపల్లి

సోన్ మండలం పాక్‌పట్ల శివారులో నిర్మించ తలపెట్టిన ఆయిల్ పామ్ పరిశ్రమను నిజామాబాద్ జిల్లాకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోందని, ఇక్కడ పరిశ్రమ నిర్మిస్తున్నారనే ఉద్దేశంతోనే ఆయిల్ పామ్ సాగు చేశాం. ఆయిల్ పామ్ పరిశ్రమ తరలిస్తే ఉద్యమిస్తాం. అధికారులు పునరాలోచించాలి. పరిశ్రమను ఇక్కడే నిర్మించాలి.

నాలుగోరోజు కుష్మాండ దేవిగా



నవరాత్రి ఉత్సవాల్లో నాలుగవరోజు కుష్మాండ దేవిగా సరస్వతీ దేవి

బాసర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జ్ఞానసరస్వతీ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల నాలుగోరోజు ఆదిశక్తి అమ్మవారు కుష్మాండ దేవి అవతారంలో భక్తులకు అలంకార దర్శనం ఇచ్చారు. అమ్మవారి ఆరాధనలో పాల్గొన్న భక్తులు మొక్కులు చెల్లించారు. అయితే ఎడతెరపిలేని వర్షాల కారణంగా భక్తుల రాకపై కొంత ప్రభావం కనిపించింది. నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై నాలుగు రోజులు గడిచినప్పటికీ ఆశించిన స్థాయిలో భక్తులు ఇంకా రాలేదు. అయినప్పటికీ హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు, దీక్షలు, అమ్మవారి నినాదాలతో వేడుకలు కొనసాగుతున్నాయి. మరోవైపు వర్షాన్ని లెక్కచేయకుండా వచ్చిన భక్తులు అమ్మవారి కుష్మాండ అవతారాన్ని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, నాబార్డు డీడీఎం వీరభద్రుడు, ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, పాల్గొన్నారు.

పీఎంజన్‌మన్ పూర్తి చేయాలి..

నిర్మల్‌రూరల్ : కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ.. పీఎం జుగా, దర్తి అంబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని చెప్పారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్‌వాడీలు, వసతి గృహాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలికవసతులను కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సిబ్బంది, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతి ఇంటికి సంబంధించిన మార్కౌట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు దశల వారీగా నిరంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మార్కౌట్, బేస్మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు.

జల్ సంచయ్‌లో నిర్మల్‌కు 2వ ర్యాంక్

- కోటి రూపాయల నగదు బహుమతి

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా దేశ వ్యాప్తంగా మరోసారి ప్రత్యేక గుర్తింపు సాధించింది. నీటి సంరక్షణ, ప్రజల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణలో విశిష్ట కృషి చేసి, జల్ సంచయ్ - జన భాగిధారి కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వర్గం- 2లో రెండవ ర్యాంక్ సాధించింది. ఈ ప్రతిష్టాత్మక విజయంతో పాటు జిల్లాకు ఒక కోటి రూపాయల నగదు బహుమతి లభించడం గర్వకారణంగా నిలిచింది. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్ డ్యాంలు నిర్మాణం, మరమ్మతులు చేపట్టడం, భూగర్భ జలాలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడం నిర్మల్ జిల్లాకు ఈ జాతీయ గుర్తింపుని తెచ్చిపెట్టింది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక సంస్థల సమన్వయం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని కేంద్ర పరిశీలక బృందం నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... ఇది నిర్మల్ జిల్లా ప్రజల కృషి, నిబద్ధతకు నిదర్శనం. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ కలిసి నీటి సంరక్షణలో చేసిన కృషి ఫలితమే ఈ జాతీయ ర్యాంక్. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి రంగాల్లో జాతీయ స్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలకు ప్రజలు భాగస్వామ్యం జతకలిసినప్పుడు ఎలా ఫలితాలు వస్తాయో నిర్మల్ జిల్లా మరోసారి నిరూపించింది. ఈ జాతీయ పురస్కారం జిల్లాకు గౌరవాన్ని మాత్రమే కాక, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రేరణనిచ్చేలా నిలుస్తుందని తెలిపారు.

వర్షంలోనూ యూరియా తిప్పలు



యూరియా కోసం వర్షంలో గొడుగులతో రైతులు

దస్తురాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం సాగుసీజన్‌లో యూరియా కోసం రైతులు ఎగబడి వస్తున్నారు. అయితే ఎరువుల కోసం వర్షంలో తడిసిపోతూ కూడా గంటల తరబడి క్యూలో నిలబడుతున్నారు. పీఏసీఎస్ దస్తురాబాద్ సబ్ సెంటర్ వద్ద యూరియా కోసం గొడుగులు, రెయిన్‌కోట్లు వేసుకుని రైతులు క్యూలో నిలబడ్డారు.

నేటి నుంచి మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ

- అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో దుకాణాల కేటాయింపు
- దరఖాస్తు రుసుం రూ.3 లక్షలు



మద్యం సీసాలు

భైంసా, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైన్స్ షాపుల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి రాష్ట్రప్రభుత్వం గురువారం మార్గదర్శకాలు జారీచేసింది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత షాపుల కేటాయింపు కోసం గాను శుక్రవారం నుంచి అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. అక్టోబరు 23న లాటరీ విధానంలో షాపులను కేటాయించనున్నారు. రెండుసంవత్సరాల కాలపరిమితి 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు అనుమతులతో ఎక్సైజ్ శాఖ నూతన లైసెన్స్‌లను జారీ చేయనుంది.

- **దరఖాస్తు ఫీజు లక్ష పెంపు**

ఇది వరకు వైన్స్ షాపుల దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం సంబంధిత ఫీజును లక్ష పెంచివేసి రూ.3 లక్షలుగా నిర్ధారించారు. జిల్లాలో నిర్మల్, భైంసా ఎక్సైజ్ సర్కిళ్లు ఉన్నాయి. ఇందులో నిర్మల్ సర్కిల్ పరిధిలో 27 వైన్స్‌షాపులు, భైంసా సర్కిల్ పరిధిలో 18 వైన్స్ షాపులు కలిపి మొత్తం 47 వైన్స్ షాపులున్నాయి. వైన్స్ షాపుల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించింది. ఇందులో గౌడ్ సామాజికవర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. రిజర్వేషన్ దరఖాస్తులకు సంబంధించి కులధ్రువీకరణ తప్పనిసరి చేశారు. గతంలో జిల్లాలోని 47 వైన్స్ షాపుల కోసం గాను 1019 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి 2023 ఆగస్టు మాసంలో దరఖాస్తుల స్వీకరణ జరిగింది. రూ.2 లక్షల రుసుంతో జరిగిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 1019 మంది దరఖాస్తులు చేసుకోగా వీటి ద్వారా ప్రభుత్వానికి రూ.20.38 కోట్ల ఆదాయం సమకూరింది.

ఖానాపూర్ అభివృద్ధికి నిధుల విడుదల

ఖానాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. సీడీఎంఏ ద్వారా పలు అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు విడుదలైనట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ 'ఆంధ్రజ్యోతి'కి గురువారం ఫోన్ ద్వారా వెల్లడించారు. ఈ నిధులతో పట్టణంలో ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, పట్టణంలో మిగిలిపోయిన హైమాస్ లైట్ల ఏర్పాటు, పట్టణ పరిధిలోని కప్పలకుంట, బొడ్డోని కుంటల పరిరక్షణకు రూ. 90 లక్షలు విడుదలయ్యాయన్నారు. పట్టణంలో పారిశుధ్య వ్యర్థాలను ఎత్తివేయడానికి ఉపయోగించేందుకు జేసీబీ, హైడ్రాలిక్ నిచ్చెన, ఆటోల కొనుగోలు కోసం రూ.1.25 కోట్లు, వరద నీటి కాలువల నిర్మాణం కోసం రూ.1.25 కోట్లు, మున్సిపల్ పార్క్ అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నర్సాపూర్ పీఎస్‌లో ఏఎస్పీ వార్షిక తనిఖీ

నర్సాపూర్(జి), సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) రాజేష్ మీనా వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో పోలీస్ స్టేషన్‌పై జరిగిన మావోయిస్టుల దాడి, సిబ్బంది, రికార్డులు, వసతుల గురించి సమగ్రంగా ఆరా తీశారు. ఎ 2005లో మావోయిస్టులు నర్సాపూర్(జి) పోలీస్ స్టేషన్ పాత భవనాన్ని పేల్చి వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ ఘటనలో కొంత ప్రాణం నష్టం జరిగిందని, పోలీస్ స్టేషన్ భవనం పూర్తిగా ధ్వంసమైందని అధికారులు ఆయనకు వివరించారు. మండల కేంద్రంలోని బ్యాంక్‌లో జరిగిన మోసాలు, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరిగిన రైతు బీమా మోసాల గురించి మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఏఎస్పీ స్పందించారు. కలెక్టర్ కార్యాలయంలో అంతర్గత విచారణ జరుగుతోందన్నారు.



బాసర వద్ద నిండుగా ప్రవహిస్తున్న గోదావరి



స్వర్ణ ప్రాజెక్టు గేటు ద్వారా నీటిని వదిలిన దృశ్యం



గడ్డెన్నవాగు ప్రాజెక్టు గేట్ల నుంచి సుద్దవాగులోకి వదిలిన నీరు

బ్యాక్‌వాటర్‌తో బాసరకు ముప్పు

- జిల్లా అంతటా వర్షాలు
- నిండిన ప్రాజెక్టులు
- దెబ్బతిన్న పంటలు

బాసర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బాసర ప్రాంతం మరోసారి గోదావరి బ్యాక్‌వాటర్ ముంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మూడు నాలుగు రోజులుగా మహారాష్ట్ర ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కడి ప్రాజెక్టులు నిండిపోవడంతో పెద్ద ఎత్తున వరద గోదావరిలోకి చేరింది. మూడు రోజులుగా గోదావరిలో మూడు లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుండడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ బాసర ప్రాంతాన్ని ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి.బాసర మండల కేంద్రాన్ని వివిధ గ్రామాలకు కలిపే ఓని రోడ్డు వాగు వంతెనపై మూడు అడుగుల వరకు నీరు చేరడంతో రాకపోలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎనిమిది గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు కోల్పోయాయి. స్నాన ఘట్టాలకు వెళ్లే లోతట్టు వంతెన నీటిలో మునిగి పోయింది.

సారంగాపూర్ :స్వర్ణ ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రలో గురువారం ఉదయం కురిసిన భారీవర్షానికి స్వర్ణప్రాజెక్టులోకి వర ద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు గేటును ఎత్తి 1985 వేల క్యూసెక్కుల వరద నీరును దిగువ ప్రాంతానికి వదిలి పెట్టినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

భైంసా : గడ్డెన్నవాగు ప్రాజెక్టులో రెండు వరద గేట్ల ద్వారా వరద నీటిని సుద్దవాగులోకి విడుదల చేశారు. సాయంత్రం 5 గంటల ప్రాంతం వరకు 11,400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగింది. నీటి నిల్వలు 1.83 టీఎంసీలుగా ఉంది.

కుంటాల : మండలంలో గురువారం ఉదయం నుంచి ముసురు పడింది. 15 రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో రైతులకు సంబంధించిన పత్తి, సోయా పంటలు దెబ్బతింటున్నాయి. గురువారం సాయంత్రం వరకు కూడా ముసురు తగ్గలేదు.

ఉప్పొంగిన ఉత్తర వాహిని

ఖానాపూర్ : ఉత్తర వాహిని గోదావరి నది గురువారం ఉప్పొంగి ప్రవహించింది. దీంతో నదితీరంలో ఉన్న స్మశాన వాటిక పూర్తిగా నీట మునిగింది. గోదావరి నది వద్దకు వస్తున్న సందర్శకులతో నది తీర ప్రాంతం సందడిగా మారింది. నది తీరంలో ఉన్న పరమశివుని విగ్రహం చుట్టూ నీరు చేరడంతో ఆ ప్రాంతంసెల్ఫీలు దిగేందుకు పలువురు పోటీపడ్డారు. భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద ఉధృతికి అతి పురాతన ఆనకట్ట సదర్మాట్ గేట్లు విరిగిపోయాయి. ఎగువన ఉన్న ఎస్సారెస్పీ నుండి గత కొద్ది రోజులుగా నిరంతరాయంగా భారీ వరద నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.



వరద ఉధృతికి విరిగిపోయిన సదర్మాట్ గేటు

తెలంగాణకు ప్రతీకగా బతుకమ్మ పండుగ



● రాథోడ్ రాజేశ్వరి, తహసీల్దార్, బోరజ్

తెలంగాణకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలిచింది. ఈ సంస్కృతి సాంప్రదాయాలను నేడు విదేశాల్లో సైతం బతుకమ్మ పండుగను మహిళలు జరుపుకుంటున్నారు. చిన్నతనంలో తమ తోటి స్నేహితులతో కలిసి బతుకమ్మ బావిచుట్టు చప్పట్లు పాటలు పాడుతూ నృత్యాలు చేసే వాళ్లం. తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మ పండుగను బంధువులతో సంతోషంగా జరుపుకునే వాళ్లం.

తెలంగాణ మహిళల జీవిత వేడుక



● హేమలత, అంగన్‌వాడీ టీచర్, బజార్ హత్నూర్

మాతృ ప్రకృతితో ముడి పడిన పండగే బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ పండగ. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తాం. తెలంగాణ మహిళల జీవిత వేడుకగా జరుపుకుంటాం. ఈ పండుగ ద్వారా గౌరీ దేవి ఆశీస్సులతో అందరికీ మంచి ఆరోగ్యం సమకూరాలని వేడుకుంటాం. ఎంగిలి పూల నుంచి సద్దుల వరకు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటాం.

తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చే వాళ్లం



● మేఘమాల రెడ్డి, ఈజీఎస్ ఏపీవో, తలమడుగు

చిన్నతనంలో బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఎంతో సంతోషపడే వాళ్లం. బతుకమ్మను తయారు చేసేందుకు చిన్ననాటి స్నేహితులతో కలిసి వ్యవసాయ పొలాలకు వెళ్లి రంగురంగుల తీరొక పువ్వులను తీసుకువచ్చి బతుకమ్మను తయారు చేసి పల్లె జానపద పాటలను పాడుతూ ఆటలు ఆడుతూ పండుగను జరుపుకునే వాళ్లం. ఎక్కడికి వెళ్లినా బతుకమ్మ పండుగకు అమ్మ వాళ్లింటికి వెళ్తాను.





మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న సుగుణక్క

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

ఉట్నూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్క, భుజంరావు దంపతులు గురువారం పరామర్శించారు. పులిమడుగు గ్రామానికి చెందిన ఆడే పరశురాం మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పరశురాం చిత్రపటానికి పూలమాల అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. శంకర్‌నాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాదవ్‌బలిరాం గుర్తు తెలియని వాహనం ఢీకొని దుర్మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వర్కర్‌గా పని చేసిన రాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె వెంట సంతోష్‌జాదవ్, ఆడేదత్తరాం, రాథోడ్‌బలిరాం, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్‌జాదవ్, వికాస్‌జాదవ్,హస్నాపూర్ మాజీ ఉప సర్పంచ్ అశోక్, జావిద్ తదితరులున్నారు.

జైనథ్ రూరల్ సీఐగా శ్రావణ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ



జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న సీఐ శ్రావణ్‌కుమార్

జైనథ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జైనథ్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రావణ్‌కుమార్ గురువారం జైనథ్ పోలీసు సర్కిల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు సీఐగా బాధ్యతలు నిర్వహించిన సాయినాథ్ నిజామాబాద్ సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీలో విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్ జైనథ్ రూరల్ సీఐగా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ శ్రావణ్‌కుమార్ జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐని ఆలయ సిబ్బంది సత్కరించారు. జైనథ్ ఎస్సై గౌతంపవార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జైనత్ లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ చైర్మన్‌ను అడ్డిరూకేష్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎ.అశోక్‌రెడ్డి,ఎండోమెంట్ అధికారి సాయికిరణ్‌రెడ్డి, అర్చకులు వెంకన్న పాల్గొన్నారు.

గిరిజన సహకార సంస్థను బలోపేతం చేయాలి

● డీఆర్ డీపోలు ప్రజా పంపిణీకి పరిమితం కావద్దు
● డీఎం సందీప్‌కుమార్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎం సందీప్‌కుమార్

ఉట్నూర్, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): గిరిజన సహకార సంస్థను బలోపేతం చేయడానికి ప్రతి ఉద్యోగి శ్రమించాలని, గిరిజన గ్రామాలలో ఏర్పాటు చేసిన డీఆర్ డీపోలు కేవలం ప్రజా పంపిణీ విధానానికి పరిమితం కాకుండా నిత్యావసర సరుకులు అందించాలని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్‌కుమార్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఆదేశాలతో ఇచ్చోడ, ఆదిలాబాద్ సొసైటీల మేనేజర్లు, అకౌంటెంట్లు, గోడౌన్ క్లర్క్‌లు, జూనియర్ అసిస్టెంట్లు, సేల్స్‌మెన్‌లతో గురువారం జీసీసీ సొసైటీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇక నుంచి డీఆర్ డిపోలలో ప్రజా పంపిణీ బియ్యం పంపిణీ చేయడంతో పాటు ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులను కూడా అందుబాటులో ఉంచుతామని అన్నారు. గిరిజన సహకార సంస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రతి ఉద్యోగి కష్టపడి పని చేయాలని కోరారు. గిరిజనులు సేకరించి అటవి ఉత్పత్తులకు సైతం గిట్టుబాటు ధర చెల్లించి గిరిజనులు మధ్య దళారులను ఆశ్రయించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ గులాబ్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్లు,జూనియర్ అసిస్టెంట్లు, సేల్స్‌మెన్, డివిజనల్ ఆఫీస్ సిబ్బంది లింబారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ జయంతి

ఉట్నూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పూలాజిబాబా డిగ్రీ కాలేజ్ ఆవరణలో పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు పురస్కరించుకొని దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, అడ్వకేట్ బానోత్‌జగన్‌నాయక్, సీపతి లింగాగౌడ్, నాగభూషణం, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ శేషరావు, టేకం హరిప్రసాద్, కాలేరి గంగాధర్, విజయ్, చింతల రమణ, బానోత్ జితేందర్ కైలాస్ పాల్గొన్నారు.

ఎస్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌టీయూ ఆదిలాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడిగా మూగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ రవికుమార్, ఆర్థిక కా ర్యదర్శిగా బత్తూరి సంతోష్‌తో పాటు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మావల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. మావల సీఐ స్వామి కర్రె తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హనుమాన్ నగర్‌కి చెందిన సామ అశోక్ రెడ్డి వ్యవసాయం చేస్తుంటాడు. జైనథ్ మండలంలోని పెండలవాడ గ్రామంలో తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తుంటాడు. అధిక వర్షాల కారణంగా దిగు బడులపై ఎపుడు తన భార్యతో దిగులు చెందుతూ ఉండేవాడు. అయితే బుధవారం రాత్రి పురుగుల మందు తాగి కుటుంబ సభ్యు లకు చెప్పగా హుటాహుటిన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

భవన నిర్మాణం పూర్తయ్యాకే

వీడీసీ ఎన్నికలకు సమాయత్తం

బోథ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ వాయిదా పడింది. గ్రామాభివృ ద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వీడీసీ భవన నిర్మాణం పూర్తయిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని వీడీసీ అధ్యక్షుడు తుల శ్రీనివాస్‌తో పాటు గ్రామస్థులు తీ ర్మానించారు. వీడీసీ అధ్యక్షుడి ఎన్నికల విషయం ఇటీవల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకొని వీడీసీ అధ్యక్షుడి ఎంపికపై తీర్మానించారు. మాజీ సర్పంచ్ సదానందం, బీజేపీ జిల్లా నాయకులు జీవీ రమణ, వీడీసీ అధ్యక్షులతో పాటు కార్యవర్గం గ్రామ పెద్దలు సమావేశానికి హాజరై నిర్ణయం తీసుకున్నారు.

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సద్దాం అన్నారు. స్వచ్ఛ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం లింగట్ల గోండుగూడలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

నాయకుల మాటలు నమ్మి మోసపోకండి

● మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి

తలమడుగు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పదవుల కోసం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలకు ఎవరు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉమ్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయని పదవుల కోసం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాయమాటలతో వస్తారన్నారు.

పంటల లెక్క పక్కానేనా?

(5వ పేజీ తరువాయి)

కొనుగోళ్లలో అవకతవకలు, అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. అక్టోబర్ 10 వరకు క్రాప్‌బుకింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో వ్యవసాయ శాఖాధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

రైతులు చెప్పిందే లెక్క..

అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లకుండానే క్రాప్‌బుకింగ్ చేయడంతో రైతులు చెప్పిందే లెక్కాగా మారుతుంది. దీంతో పంట కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఎందుకంటే కొంత మంది రైతులు తక్కువ విస్తీర్ణంలో పత్తి పంటను సాగుచేసి ఎక్కువ విస్తీర్ణంను నమోదు చేయిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో పత్తి కొనుగోళ్లలో భారీ అవినీతి అక్రమాలు జరి గే అవకాశం ఉంది. దళారులకు సహకరిస్తూ అక్రమ పత్తి కొనుగోళ్లకు తెరలేపుతున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు వెలుగు చూసిన అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు. కొన్ని మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండానే రైతువేదికలు, గ్రామ పంచాయతీల్లోనే క్రాప్‌బుకింగ్ చేస్తున్నారు.అలాగే రైతులకు ఫోన్ చేసి మరి వివరాలను సేకరించి నమోదు చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇలాంటి పరిస్థితులతో ఖచ్చితమైన లెక్కలు తెలిసే అవకాశం ఉండదంటున్నారు.

హడావిడిగా వివరాల నమోదు..

క్షేత్రస్థాయిలో సాగవుతున్న పంటలకు అధికారుల లెక్కలకు ఎలాంటి పొంతన లేకుండానే పోతుంది. ప్రతియేటా పత్తి దిగుబడుల పై అధికారుల అంచనాలు తలకిందులవుతున్నాయి.దీనంతటికి పంటల లెక్కలు సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణమంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారమే ఎరువుల కేటాయింపు, దిగుబడుల అంచనా, పంట నష్టంపై అంచనా వేసే అవకాశం ఉంటుంది. పంట చేతికి వచ్చేం త వరకు క్రాప్‌బుకింగ్‌ను నమోదు చేయక పోవడంతో ముందస్తు కొనుగోలు ఏర్పాట్లకు అవకాశమే లేకుండా పోతుంది. ఉన్నతాధికారుల హె చ్చరికలతో ఆదరబాదరగా అంచనాలు వేయడంతోనే ప్రతిసారి పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

గడువులోగానే పూర్తి చేస్తాం

● శ్రీధర్‌స్వామి (జిల్లా వ్యవసాయ శాఖాధికారి)



జిల్లాలో క్రాప్‌బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. పంటలను నమోదు చేసే యాప్ ఆలస్యంగా అందుబాటులోకి రావడంతోనే ఇబ్బందిగా మారింది. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఇప్పటి వరకు 50 శాతం క్రాప్‌బుకింగ్ పూర్తయింది. అక్టోబరు 10 వరకు పంటల లెక్కలు పూర్తి చేసి ఆన్‌లైన్ చేస్తాం.

తెల్లకల్లు బట్టి నిర్వాహకుడి అరెస్టు

మావల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి పర్మిషన్ లేకుండా తెల్ల కళ్ళు బట్టి నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మావల సిఐ స్వామి కర్రె తెలిపారు. మండలంలోని బట్టి సవర్గం గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బగూడలో కొంత కాలంగా నాగరాజుగౌడ్ అనే వ్యక్తి తెల్లకల్లు బట్టి నడుపుతున్నాడు. దీనికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో గ్రామస్థులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అయితే విచారణ చేపట్టిన పోలీసులు నిర్వాహకుడు నాగరాజును గురువారం అరెస్టు చేశారు.

బాధితులకు న్యాయం చేయండి

● తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన బదిలీచేసే విధంగా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దర్శనం దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2022 సంవత్సరంలో విడుదల చేసిన 317 జీవో వలన ఎందరో స్థానికులైన తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానికేతర జిల్లాలకు కేటాయించబడి, అనేక అవస్థలు పడుతున్నారని, శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భూమన్న, గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సర్దుబాటు వెంటనే చేపట్టాలి

కడెం : జిల్లాలో ఇటీవల ప్రమోషన్ల ప్రక్రియ అయిపోయిన దృష్ట్యా విద్యార్థి టీచర్లను నిష్పత్తి ప్రకారం సర్దుబాటు ప్రక్రియను తిరిగి ప్రారంభించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యయ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో బతుకమ్మ ఆడిన జిల్లా నాయకురాలు

కడెం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చొప్పదండి భవాని మాట్లాడుతూ.. ఆశ్వయుజ అమావాస్య ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజులు పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ఉత్సాహాలతో బతుకమ్మ ఆడుతారన్నారు.

నేడు ప్రభుత్వ కళాశాలల్లో పేరెంట్ మీటింగ్

దిలావర్‌పూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్‌లో మెరుగైన ఫలితాల కోసం ఇంటర్ బోర్డ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకోనున్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని తదనుగుణంగా ఏమి చేయాలనే దానిపై ఇంటర్ బోర్డ్ నిర్ణయం ఉంటుందని కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఈ మీటింగ్‌కు హాజరు కావాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సుదర్శన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు డీసీసీ అధ్యక్షుడి పరామర్శ

దిలావర్‌పూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇరువురు మండల కాంగ్రెస్ నాయకులను డీసీసీ అధ్యక్షుడు పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సాంగ్వి మాజీ సర్పంచ్ మనోహర్ రావును, సిర్గాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారాయణ రెడ్డిని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు పరామర్శించారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి...

లక్ష్మణచాంద : మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గుజ్జారి కౌసల్య గణేష్ కుటుంబాన్ని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు గురువారం పరామర్శించారు. గణేష్ తల్లి గుజ్జారి రాజుబాయి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన గణేష్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కే. రాంరెడి ఉన్నారు.

నిమ్స్‌లో బాధితులకు జాన్సన్‌నాయక్ పరామర్శ

కడెం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని జాన్సన్‌నాయక్ పరామర్శించారు. పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన దుర్గం రాజన్నను గురువారం బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలివ్వండి

● తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఖానాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. ఖానాపూర్ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, డబుల్ బెడ్ రూమ్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ఆందోళనలో నంది రామయ్య మాట్లాడుతూ... లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సుజాతకు అందజేశారు. కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు బాణావత్ గోవింద్, ముత్తన్న, షేక్ హైమద్, ప్రభాకర్, పద్మ, నర్సన్న, శ్రీను, నుస్రత్, శ్రీదేవి, భూమక్క, పద్మావతి సహా పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

మేము అర్హులమే..

తాము అర్హులమేనని డబుల్‌బెడ్ రూమ్ అనర్హుల జాబితాలో ఉన్న 16 మంది పేర్కొన్నారు. గురువారం ఖానాపూర్ తహసీల్దార్ సుజాతను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నిరుపేదలుగా మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అనుభవించేందుకు తాము అర్హులము కాదని కొంత మంది చేస్తున్న ఆరోపణలు సరికావన్నారు. అనర్హుల జాబితాలో ఉన్న 16 మంది లబ్ధిదారులు, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

ఏఎన్ రెడ్డి కాలనీలో చోరీ

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఏఎన్ రెడ్డి కాలనీలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. సారంగాపూర్ హైస్కూల్‌లో స్కూల్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రమేష్‌చందర్ గౌడ్ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. బాధితుల కథనం ప్రకారం వీరి కూతురు, అల్లుడు వృత్తిరీత్యా మహారాష్ట్రలో ఉండడంతో ఆయన సతీమణి ఇటీవల వారి వద్దకు వెళ్లారు. దసరా సెలవులు కావడంతో ఈనెల 22న మధ్యాహ్నం రమేష్‌చందర్ గౌడ్ కూడా మహారాష్ట్రకు వెళ్లారు. కుటుంబ సభ్యులను తీసుకువచ్చేందుకు వెళ్లగా.. ఈ ఘటన చోటుచేసుకుంది. తెల్లవారు జామున పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. ఈ విషయాన్ని రమేష్‌చందర్ గౌడ్ కుటుంబసభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు ఐదున్నర కేజీలవెండి, తులంనర బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. క్లూస్, ఫింగర్ ప్రింట్ టీంలు చేరుకుని చోరీ ఘటనపై క్షుణ్ణంగా వివరాలు సేకరించారు. బాధితులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి

దస్తురాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొడిసిర్యాల్ గోండుగూడెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా ఆడే పద్మ (35) అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మ నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో ఆసుపత్రిలో సైతం వైద్యం చేయించుకొని ఇంటికి వచ్చింది. కాగా గురువారం మరణించిందని తెలిపారు. పద్మ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గత 15 సంవత్సరాల నుంచి ఆయాగా విధులు నిర్వహిస్తుంది. ఆమెకు భర్త, ఇద్దరు కొడుకులున్నారు.

బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దసరా పండుగ రోజున గ్రామ పంచాయతీ సిబ్బందిని పస్తులు ఉంచకుండా బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రవి, వెంకటేష్, స్వామి, పోశెట్టి, నర్సయ్య, నాగరాజు, రవి, లక్ష్మీ, నర్సవ్వ, పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు

కుంటాల, సెప్టెంబరు, 25 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ప్రతిరోజు మండలంలో అంగరంగ వైభవంగా ఉదయం, సాయంత్రం మహిళలు మంగళ హారతులతో దుర్గ మండపానికి వెళ్లి పూజలు నిర్వహిస్తున్నారు. చిత్రసేన యూత్ ఆధ్వర్యంలో మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి : జేఏసీ



గ్రామస్థులతో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

దిలావర్‌పూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీని శాశ్వతంగా రద్దు చేసే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం సమావేశం నిర్వహించి దిలావర్‌పూర్ గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కన్నెగంటి రవి మాట్లాడుతూ... పోరాటాలతోనే ప్రభుత్వం తాత్కాలికంగా దిగొచ్చి ఫ్యాక్టరీ పనులను నిలిపి వేసిందని గుర్తుచేశారు. ఎన్నికల అనంతరం మళ్లీ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించే అవకాశం ఉందని, నిర్మాణపు పనులు చేపడితే మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని రవి సూచించారు. ఎన్నికలను ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాటానికి ఒక ముఖ్యమైన వేదికగా మార్చుకోవాలని జేఏసీ ప్రణాళిక రూపొందించింది. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాబురావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పండిత్ దీన్ దయాళ్ జయంతి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి నిర్వహించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయుడిని బీజేపీ నాయకులు కొనియాడారు.

కుంటాల : మండలంలోని వెంకూర్‌లో బూత్ అధ్యక్షుడు సాయి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యద ర్శి సూర్యవంశి సాయి, బాజరావు, సిందే సాయినాథ్, నవీన్, కార్యకర్తలున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

తానూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భోసి గ్రామంలో గురువారం బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. మహాదేవుని ఆలయం వరకు శోభయాత్రగా వెళ్లారు.

ఆలయాల నిర్మాణానికి నిధులివ్వండి

● మంత్రి కొండా సురేఖకు ముథోల్ మాజీ ఎమ్మెల్యే వినతి



మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

భైంసా, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో నూతనంగా ఆలయాలు నిర్మించేందుకుగాను అవసరమైన మేర నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖకు ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మాజీ ఎమ్మెల్యే పాటిల్ మంత్రి సురేఖను కలిసి సంబంధిత విషయంలో వినతి పత్రం అందచేశారు. మాజీ ఎమ్మెల్యే పాటిల్ విలేకరులకు ఫోన్ ద్వారా మాట్లాడి తెలియపరిచారు.

నిగ్వాలో కార్డెన్ సర్చ్



కార్డెన్‌సర్చ్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు

కుబీర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిగ్వా గ్రామంలో గురువారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. భైంసా రూరల్ సీఐ నైలు ఆధ్వర్యంలో పోలీసులు వేకువ జామున గ్రామంలో సోదాలు నిర్వహించారు. గ్రామంలోని ఆయా ఇంట్లలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 120 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలు స్వాదీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తమ వాహనాలకు సంబంధించి సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నిర్మల్‌లో దొడ్డిదారిన ఉద్యోగాల భర్తీ

● తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మహిపాల్ యాదవ్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో దొడ్డి దారిన బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మహిపాల్ యాదవ్ ఆరోపించారు. గురువారం నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలన నుంచి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను గుట్టు చప్పుడు కాకుండా దొడ్డి దారిలో భర్తీలు జరుగుతున్నాయన్నారు. అక్రమ దారిలో ఉద్యోగాలను కొనుక్కొని సంపాదించాలని ప్రయత్నిస్తున్న వారిపై అలాగే అక్రమంగా డబ్బులు తీసుకుని భర్తీ చేయాలని చూస్తున్న అధికారులపై తాము పోరాటం చేస్తున్నామని వివరించారు. గత సంవత్సరం నుంచి హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఇలా తెలంగాణ వ్యాప్తంగా అన్ని చోట్ల ధర్నాలు చేసి దొడ్డిదారి ఉద్యోగాలను ఆపేశామని తెలిపారు. అలాగే నిర్మల్‌లో దొడ్డిదారిలో ఉద్యోగాలు భర్తీ జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో కూడా నిర్మల్ మున్సిపల్‌లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. దీనికి ఎంక్వైరీ కమిటీ అధికారిక ఆర్డీవోను నియమించి, ఉద్యోగాలలో జరిగిన అవకతవకల గురించి పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని చెప్పారు. విద్యార్థి నాయకులు కాశి, రాహుల్, సిద్ధార్థ ఉన్నారు.



గొంతులు కలిపి పాడితేనే అందం

బతుకమ్మను చిన్నప్పుడు సంబరంగా ఆడుకునే వాళ్లం. చప్పట్లు, కోలాలతో బతుకమ్మ పాటలు పాడేవాళ్లం. ఇప్పుడు రికార్డులు వేసి చప్పట్లు కలుపుతూ స్టెప్పులేస్తున్నారు. ఇది బతుకమ్మ వలే అనిపించదు. అందరూ స్వయంగా గొంతులు కలిపి పాడితేనే అందం. ఇప్పటివాళ్ల పాటలు పాడడం తక్కువైంది. తొమ్మిది రోజుల పాటు పూజించడం ప్రత్యేకంగా భావించేవాళ్లం.

- శారద, ఆర్‌ఐ, కడెం



ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పండుగ

ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అంటే మాకెంతో ఇష్టం. మా బంధువులతో కలిసి తొమ్మిది రకాల పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసుకొని అందులో గౌరమ్మను ఉంచి భక్తి శ్రద్ధల తో చుట్టూ కోలాలు వేస్తూ బతుకమ్మ పాటలు పాడుకుంటూ వెళ్లి మళ్లీ రావమ్మ అంటూ నిమజ్జనం చేస్తాం.

- అలివేలు మంగ
బీజేపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు



తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ ప్రకృతి పండుగ

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడమే కాకుండా ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచి పెడుతుంది ఈప్రకృతి పండుగ. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్యక్యాంపులో తోటి స్నేహితులతో కలిసి ఐదు రోజులపాటు బతుకమ్మను అంగరంగ వైభవంగా ఆడే వాళ్లం. చేనుకు వెళ్లి తంగేడు, గునుగు పువ్వును సేకరించి బతుకమ్మ ఆడడం అంటే చాలా ఇష్టం. ఇప్పుడు కూడా తోటి మిత్రులతో ఆనందంగా బతుకమ్మను ఆడుతాను.

- ఉమా, సూపర్‌వైజర్, ఐసీడీఎస్, ముథోల్



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

» బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ,సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తన నివాసంలో కుమారి గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి స్వాగతం పలికారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ బీఆర్ఎస్‌లో యువత భాగస్వామ్యం అవసరం అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. వీరి వెంట వెంకటరమణ, అల్లం అభిలాష్, నడికుంటి రాకేశ్, రామెల్లి ఆశన్న, రామగిరి రాకేశ్, వెంకటరమణ, రామిల్లి గంగాధర్ ఉన్నారు. పార్టీ సిద్ధాంతా లు, నియోజకవర్గ అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు.

కన్నుల పండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బోథ్,సెప్టెంబరు25(ఆంధ్రజ్యోతి):సోనాల మండల కేంద్రంలో బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలుప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో రామాలయ కమిటీ స భ్యులతో పాటు మండల కేంద్రంలోని భక్తు లు పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా శ్రీవారి రథం ఊరేగించగా మహిళలు మం గళ హారతులు పట్టుకుని స్వాగతించారు. అడుగడుగు నాభక్తులు శ్రీవారికి మంగళా రతులతో స్వాగతం పలికారు. భక్తులు రామ నామ సంకీర్తన చేస్తూ నృత్యాలు చేశా రు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాన్ని గ్రామస్థులు అంతా కలిసి ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది.

కానిస్టేబుల్ నుంచి గ్రూప్-1 ఉద్యోగానికి



శశిధర్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్ ,సెప్టెంబరు 25 (ఆంధ్ర జ్యోతి): చిన్ననాటి నుంచి కష్టపడి చదివి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం గ్రూప్ వన్ సాధించిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన యువకుడు సరసన్ శశిధర్‌రెడ్డి యువతకు ఆదర్శంగా నిలుస్తు న్నారు. గ్రూప్-1లో అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీ సర్‌గా ఉద్యోగం సాధించిన ఫైర్‌కానిస్టేబు ల్ ను పలువురు ప్రశంసిస్తున్నారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్‌గా మల్టీ జోనల్ వన్‌కు ఎంపికయ్యారు. భోరజ్ మండలం పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన ఆయన హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి బీఎస్సీ గ్రాడ్యుయేషన్, ఎంఏ హిస్టరీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2017 సంవత్సరంలో ప్రస్తుతం నిర్వహిస్తున్నటువంటి ఫైర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు.

భైంసా పట్టణవాసికి గ్రూప్- 1 ఫలితాలలో 157వ ర్యాంక్



సాయికుమార్‌ను అభినందిస్తున్న తల్లితండ్రులు

భైంసా, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషనర్ గ్రూప్ -1 పోస్టుల తుది ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో రాష్ట్రస్థాయిలో 157 ర్యాంక్ సాధించిన భైంసా పట్టణవాసి సుర్వే సాయికుమార్ బీసీ సంక్షేమాధికారి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. భైంసాలోని అయోధ్యనగర్ కాలనీ పరిధికి చెందిన సుర్వే రత్నమాల, సిద్దేశ్వర్‌పాటిల్‌ల కుమారుడైన సుర్వేసాయి కుమార్ పాఠశాల విద్యాభ్యాసం ఇక్కడి పాఠశాలలలో కొనసాగింది.

గ్రూప్- 1 ఫలితాలలో 59వ ర్యాంక్



కర్రెమ్ సంపత్‌రెడ్డి

భైంసా రూరల్, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వానల్ పాడ్ గ్రామానికి చెందిన అమృత శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు కర్రెమ్ సంపత్ రెడ్డి గ్రూప్- 1 ఫలితాలలో 59వ ర్యాంక్ సాధించి డీఎస్పీ జాబ్‌కుఎన్నికయ్యాడు.వ్యవసాయ కు టుంబంలో జన్మించి మట్టిలో మాణిక్యంగా వెలిశాడు. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి పై చదువుల కొరకై బోధన్, హైదరాబాద్ పట్టణాలలో కష్టపడి చదివి గ్రూప్-1 ఫలితాలలో 59వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పెద్దలు, పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

జోరు వానలోనూ ఆదివాసీల మహా పాదయాత్ర

» ఆదివాసీల మహా పాదయాత్ర
» ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే వరకు ఉద్యమం చేపడుతాం



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆదివాసీ సంఘ నాయకులు

తలమడుగు,సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జోరు వానలోనూ ఆదివాసుల హోరు తగ్గలేదు. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే వరకు ఉద్యమం చేపడతామని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు గూడెం గణేష్ అన్నారు. గురువారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో రాయి సెంటర్ ఆదివాసి 9 తెగల, తుడుందెబ్బ ఇతర సంఘాల ఆధ్వర్యంలో లంబాడీలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలని స్థానిక వెంకటేశ్వర ఆలయం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కొమురం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గన అధ్యక్షుడు గూడెంగణేష్ మాట్లాడుతూ బతుకు దెరువు కోసం వలస వచ్చి అక్రమ జీవులతో ఆదివాసులు దక్కవలసిన ప్రగతి ఫలాలను రాకుండా చేస్తున్న లంబాడీలను వెంటనే తొలగించాలన్నారు. అదే విధంగా సుప్రీంకోర్టు కోరిన నివేదిక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పంపించి ఆదివాసీల పక్షానా నిలబడాలని కోరారు. అదే విధంగా అక్రమంగా వలస వచ్చి నివసిస్తున్న లంబాడీలను ఎస్టీ కుల ధ్రువీకరణ పాత్రలు జారీ చేయకూడదని డిమాండ్ చేశారు. మేధావులు, విద్యావంతులు బుద్ధి జీవులు అందరు కూడా ఆదివాసి పక్షాన నిలబడి ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా వాళ్లతో నిలబడాల్సిన అవసరం సమయం ఆసన్నమైందని అమాయకమైన ఆదివాసులు అక్రమ వలసలు వచ్చినటువంటి లంబాడాలు వారి రిజర్వే షన్లను దొంగలించి విద్యా ఉద్యోగం రాజకీయం ఉపాధి అవకాశాలు సంపూర్ణమైన రిజర్వేషన్ దోచుకున్నారు. ఈరోజు ఆదివాసులు 50 సంవత్సరాల నుంచి అట్టు అడుగున నెట్టియబడ్డారు.ఆదివాసులు ఇప్పటికి కూడా జల్ జంగల్‌జమీన్ కోసం భుక్తి కొరకు విముక్తి కోసం స్వచ్ఛ సమానత్వం భుక్తి కోసం పోరుబాట పడుతున్నా రు. నేడు తలమడుగు మండలంలోని మహారాష్ట్ర నుం చి వలస వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎస్టీ కుల ధ్రువీకరణ పాత్రలు సంపాదించుకొని మావిద్యా ఉద్యోగ ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఇట్టి విషయంపై తహసీల్దార్ దృష్టి సారించి వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకూడదని ఆదివాసి పక్షాన తమరికి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా శాంతియుతంగా రా జ్యాంగ బద్ధంగా మనకు న్యాయం జరిగే వరకూ పోరా డదామని ప్రతి ఒక్కరు కూడా ఈ పోరాటాన్ని సహక రించాలని కోరారు. కాగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో లంబాడీలకు ఎస్టీసర్టిఫికెట్ వద్దన్నారు. ఎస్టీ సర్టిఫికెట్ ఇస్తే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ రాజమోన్ కు వినతి పత్రం అందజేశారు. ఇందులో తుడుందెబ్బ మం డల అధ్యక్షుడు జంగాల పోచన్న, డివిజన్ అధ్యక్షులు కుముర జ్ఞానేశ్వర్, రాజ్ సెంటర్ అధ్యక్షులు రామా రావు, ఉపాధ్యక్షుడుభుజంగరావు, మండలంలోని 35 గ్రామాలకు చెందిన ఆదివాసి గ్రామాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కుక్కలు, పందుల బెడద నుంచి ప్రజలను కాపాడాలి



అధికారికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉట్నూర్,సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలను కుక్కలు, పందుల బెడద నుంచి కాపాడాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అధికారులను కోరారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న ప్రభాకర్‌రావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ మాట్లాడుతూ ఉదయం పూట పందులు గుంపులు గుంపులుగా తిరుగుతు ఇళ్లలోకి చొచ్చుకు వచ్చి నానా బీభత్సం చేస్తున్నాయని, అడ్డుకునే ప్రయత్నం చేస్తే మీద పడిదాడులు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఇళ్లలోని మహిళలు, చిన్న పిల్లలు పందుల బెడదతో తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన మండల ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబాశ్యామ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఓపెన్ పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు, తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఈడీ పరీక్షలు నిర్మల్‌లో గురువారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాధికారి భోజన్న తెలిపారు. ఉదయం జరిగిన పదవ తరగతి పరీక్షలలో 202 మందికి గాను 170 మంది హాజరు కాగా, ఇంటర్మీడియట్ పరీక్షలలో 29 మందికి గాను 16 మంది హాజరయ్యారు. అదేవిధంగా డీఈడీ పరీక్షలకు 53 మందికి గాను 51 మంది హాజరయ్యారు. పగలు జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 17 మందికి గాను 11 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్‌తో కలిసి తనిఖీ చేశారు.

రిమ్స్‌లో హెపటైటీస్ బీ వాక్సినేషన్

ఆదిలాబాద్‌టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటైన హెపటైటిస్ బీ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అన్నారు. రిమ్స్ ఆడిటోరియంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హెపటైటిసి బీ వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు, మెడికొలకు వ్యాక్సినేషన్ చేశారు. కాలేయంపై ప్రభావం చూపే హెపటైటీస్ బీ వ్యాధి ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. వైద్యులు, సిబ్బంది, మెడికొలకు వాక్సినేషన్ చేయాలన్న వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ం డాక్టర్ సాధన పాల్గొన్నారు.

పీవీటీజీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అభివాదం చేస్తున్న పీవీటీజీ నాయకులు

ఉట్నూర్, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఆదిమ గిరిజనుల (పీవీటీజీ) సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పీవీటీజీ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. భద్రాచలంలో జరిగిన పీవీటీజీ గిరిజనుల రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని నూతన వ్యవస్థాపక అధ్యక్షులు కుడిమెత తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీవీటీజీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పీవీటీజీలకు ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని, కేంద్రం ప్రకటించిన పీఎం జన్మన్ పకడ్బందీగా అమలు పరచాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో పీవీటీజీలకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని,వైద్యరంగంలో పీవీటీజీలకుకార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాల న్నారు.ఈసమావేశంలో కొండరెడ్లు, కొలాం,తోటి, చెంచులు హాజరయ్యారన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పీవీటీజీ రాష్ట్ర అధ్యక్షులుగా ఆత్రంభీమ్‌రావ్; రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మల శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులుగా కుడిమెత తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముర్లరమేష్‌రెడ్డి, నైతం రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జయరాం, గౌరవ అధ్యక్షులుగా చాహాకటి దస్సు, కోశాధికారిగా ముకుందరావు, టేకం బీమ్‌రావు, సమన్వయ కర్తలు యు.లింగయ్య, శంకరయ్య, రాజేంద్రప్రసాద్, పెద్దిరాజు, టేకం బాస్కర్, మర్సకోల బాపురావు, రాష్ట్ర సలహాదారులుగా కమలమనోహర్, టేకం వసంత్‌లను ఎన్నుకున్నారు.

ఏకధాటిగా కురుస్తున్న వర్షం.. బురదమయంగా రోడ్లు



నర్సాపూర్(బి)రోడ్డు ఇదే..

ఉట్నూర్,సెప్టెంబరు25(ఆంధ్రజ్యోతి): గత రాత్రి నుంచి ఏకదాటిగా కురుస్తున్న వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గురువారం సాయంత్రానికి సైతం వర్షం తగ్గక పోవడంతో పనులు చేసుకోలేక గ్రామీణులు రైతులు ఇక్కట్లకు గురి అయ్యారు. మండలంలోని దుర్గాపూర్, వంకతుమ్మ, చాందూరి, నర్సాపూర్, గంగాపూర్, మత్తడిగవాగు, షాంపూర్, నాగపూర్, పులిమడుగు ప్రాంతాలలో ఉన్న వాగులు పొంగి ప్రవహించాయి. వాగులకు అటువైపు ప్రాంతాలలో ఉన్న ప్రజలు గ్రామాలు దాటి బయటకు రాలేక పోయారు. మండలంలోని రాముగూడ నుంచి నర్సాపూర్, చెరువుగూడెం నుంచి దంతనపల్లి, కుమ్మరికుంట నుంచి ఉట్నూర్, పిట్లగూడెం నుంచి పెర్కగూడెంల వైపు వెళ్లే ప్రజలకు రోడ్లు అన్ని బురదమయంగా మారడంతో ఇబ్బందులు పడ్డారు.

ప్రమాదకరంగా తహసీల్దార్ కార్యాలయం



ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

కడెం,సెప్టెంబరు25(ఆంధ్రజ్యోతి):కడెంలోనివర్షానికితహసీల్దార్ కార్యాలయం ప్రమాదకరం గా మారింది. బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహి స్తున్న అధికా రులు కార్యాలయానికి వచ్చేప్రజలు సైతం ప్రాణా లను అరచేతిలో పెట్టుకొనివ స్తున్నారు. ఎలాంటి ప్రా ణ, ఆస్తినష్టం జరగక ముందేచర్యలు తీసుకుంటే ప్రమాదాన్ని అరికట్టవచ్చు.

టాంజానియా నుంచి ఆదిలాబాద్ జైలుకు

» సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన ఫలితం
» ముంబై విమానాశ్రయం నుంచి నిందితుడిని తీసుకువచ్చిన జిల్లా పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టాంజానియా దేశంలో ఉంటూ ఇరు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వాట్సాప్ గ్రూప్‌లో పోస్టులు పెట్టిన వ్యక్తిని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. ఇతర దేశంలో ఉంటూ సిల్సిలా వాట్సాప్ గ్రూపు అడ్మిన్‌గా నిందితుడు వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆదిలాబాద్‌కు చెందిన రౌడీ షీటర్ క్రైంచి సలీం ప్రజలను భయాభ్రాంతులకు గురి చేసేలా పోస్ట్ పెట్టినందుకు అతనిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఈ ఘటనపై నిందితుడు షేక్ ఇర్ఫాన్ టాంజానియా దేశంలో ఉంటూ ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన సిల్సిల అనే వాట్సాప్ గ్రూపులో పోలీసులను కించపరిచేలా, ప్రజాశాంతికి భంగం కలిగించేలా విమర్శలు చేసి ఇరు వర్గాల మధ్య గొడవలు దారి తీసేలా పోస్టులు పెట్టినట్లు వివరించారు. ఈ విషయమై ఏప్రిల్ 15న ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందని, నిందితుడు ఇతర దేశంలో ఉన్నందున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన సిఫార్సు మేరకు అతనిపై ఇమిగ్రేషన్ అధికారులు లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. తాజాగా టాంజానియా నుంచి నిందితుడు ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి రాగా, ఇది వరకే ఇతనిపై ఎల్‌ఓసీ జారీ అయిన విషయాన్ని గుర్తించిన ఇమిగ్రేషన్ అధికారులు అతనిని పట్టుకొని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులకు అందించారని, జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై పీర్‌సింగ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం అతనిని పట్టుకొని అరెస్టు చేశారన్నారు. న్యాయాధికారి ముందు నిందితుడిని ప్రవేశపెట్టగా 14 రోజుల జ్యుడిషల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇది వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా గొడవలకు దారి తీసేలా పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితుడి నుంచి ఒక పాస్ పోర్ట్, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగరాజు, ఎస్సై పీర్ సింగ్, విష్ణు ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ



విద్యార్థులతో పాటు అధ్యాపకులు

ఇంద్రవెల్లి,సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని క్రీసెంట్ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాకనాటే బాలాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక క్రీసెంట్ జూనియర్ కళాశాలలో తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను కళాశాల విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ కాక నాటే బాలాజీ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకని కొనియాడారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్, కళాశాల అధ్యాపకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ వైద్య కళాశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా సాగాయి. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తో పాటు వైద్యులు, సిబ్బంది ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వద్ద గౌరమ్మకు పూజలు చేసిన అనంతరం పాటలకు తగ్గట్లుగా కోలాటాలు, నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారానికి ఆది కర్మయోగి అభియాన్

» కోసగుట్ట గ్రామంలో ఆది సేవా కేంద్రం ప్రారంభం
» నిర్మల్ జిల్లాలో 32 గ్రామాలు ఆది కర్మయోగి అభియాన్



కోసగుట్ట గ్రామంలో సమస్యలు పరిశీలిస్తున్న కేంద్ర స్పెషల్ అధికారి

పెంబి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల్లోని గిరిజనులు, గిరిజన యువత , రైతులు అలాగే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామంలోని సమస్యలు పరిష్కరించడానికి ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఆది కర్మయోగి అభియాన్ కేంద్ర స్పెషల్ అధికారి సుభాష్ సింగ్ అన్నారు. గురువారం పెంబి మండలంలోని కోసగుట్ట, పెంబి తండా, ఇటిక్యాల్, వేణునగర్ గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా ఆది సేవా కేంద్రం ప్రారంభించి అధికారులు, గ్రామస్థులతో కలిసి గ్రామంలోని సమస్యలు కావాల్సిన మౌలిక వసతుల కల్పన గురించి తెలుసుకొని గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించి, ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. ఈ పథకం కింద అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని ప్రతిపాదన సిద్ధం చేసి ఢిల్లీకి పంపించి నిధులు తెప్పించుకొని గ్రామాలను అభివృద్ధి పరిచేలా కృషి చేస్తామన్నారు. ఈ పథకం ద్వారా నిర్మల్ జిల్లాలో 32 గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అందులో పెంబి మండ లంలోని గుమ్మెన, దొందారి, వస్పల్లి, ఇటిక్యాల్, కోసగుట్ట, వేణునగర్, పోచంపల్లి, శెట్‌పల్లి, పెంబి తండాలోని అక్కోనిమాడ గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో డీటీడీవో అంబాజీ, ఏసీఎం శివాజీ, ఎంపీడీవో రమేష్, చిక్యాల రత్నాకర్ రావు, ఎంపీవోఅనిల్, జాదవ్ వెంకట్రావ్, ఏఈవో రాజ్‌కుమార్, విలాస్, మాజీ సర్పంచ్ రాజు, లక్ష్మణ్, డీటీ , డాక్టర్ వంశీ, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏపీవో తదితరులు ఉన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



గుర్రాల తండాలోని దుర్గా మండపం వద్ద నృత్యాలు చేస్తున్న భక్తులు

బోథ్/నిర్మల్‌టౌన్/లోకేశ్వరం,సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని దుర్గాదేవి వద్ద గురువారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా మండల కేంద్రం చెందిన మహిళ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో కార్యక్రమం కొనసాగింది.బోథ్,సోనాల మండలంలో దుర్గ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. సోనాల మండలంలోని గుర్రాల తండ గ్రామంలో భక్తిశ్ర ద్ధలతో నవరాత్రి ఉత్సవాలు కొనసాగు తున్నాయి. రోజంతా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వ హిస్తుండగా రాత్రి పు రుషులు నృత్యా లు చేస్తూ అలరిస్తు న్నారు. కార్యక్రమంలో భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దసరా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి వేషధా రణలో ఓ చిన్నారి అందరినీ అలరింపజేసింది.పిల్లల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారిలో దేశభక్తి పెంపొందిం చేలా చైతన్యపరుస్తుందని ఈ చిత్రాన్ని చూసిన పలువురు నెటిజెన్లు ప్రశం సిస్తున్నారు.ఈచిన్నారి ఆధ్యాత్మికంగా భక్తి గీతాలు ఆలపించడం ఓ విశేషం. లోకేశ్వరం మండల వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించుకున్నారు.బజార్‌హత్నూర్‌లోని ముత్యంపేట, గాంధీనగర్, గిర్నూర్, పిప్పిరి, దేగామ, చందు నాయక్ తండ, గంగాపూర్, దిగ్నూర్, మాంజరం తండాల్లో దీపధూప నైవేద్యాలతో అమ్మవారి ఉత్సవం జరుపుతు న్నారు.

ఉద్యోగం పేరిట మోసం చేసిన రిటైర్డ్ టీచర్ అరెస్టు

మావల, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం పేరిట డబ్బు లు వసూలు చేసి మోసం చేసిన రిటైర్డ్ టీచర్‌ను అరెస్టు చేసినట్లు మావల సీఐ స్వామి కర్రె తెలిపారు. పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో సజ్జనపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నపుడు ఉద్యోగం పెట్టిస్తానని దాసరి ఆశన్న వద్ద రూ. లక్ష యాభై వేలు తీసుకున్నాడు. తన కుమారుడు శ్రీకాంత్‌కి ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పెట్టిస్తానని నమ్మబలకడంతో డబ్బులు దాసరి ఆశన్న లక్ష్మీనారాయణకి ఇచ్చాడు. ఉద్యోగం విషయమై పలుమార్లు అడగడంతో ఒక ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఇచ్చి తప్పించుకున్నాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు గురువారం మావల పోలీస్ స్టేషన్‌ను ఆ శ్రయించి ఫిర్యాదు చేశారు. అయితే విచారణ చేపట్టిన మావల పోలీసులు రిటైర్డ్ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. కాగా ఇదివరకే ఓ ఫోర్జరీ కేసులో సైతం రిటైర్డ్ ఉపాధ్యాయుడుపై కేసు ఉందనీ సిఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం అమ్ముతున్న నిందితుడి అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివాజీ చౌక్ ప్రాంతంలో ఆంధ్ర కిరాణం యజమాని, నిందితుడు షేక్ అయాజ్ బ్రాండెడ్ రైస్ సంచులలో పీడీఎస్ రైస్ నింపుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఒకటో పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. ఇతని వద్ద నుంచి ఆరు క్వింటాళ్ల రా యితీ బియ్యాన్ని, ఒక ఆటోని సీజ్ చేశామన్నారు. పదేపదే నేరాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నందున నిందితుడి దుకాణాన్ని జప్తు చేసేందుకు ఆర్డీవోకు సిఫారసు చేశామన్నారు.



మద్యం సీసాలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

రూ.2లక్షల మద్యం ధ్వంసం

బోథ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గతంలో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న రూ.2 లక్షల విలువైన మద్యం పట్టుకున్నారు. అయితే పట్టుబడిన మద్యాన్ని గురువారం ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీ సాయి తెలిపారు. మద్యం ధ్వంసంలో ఎక్సైజ్ సీఐ జుపిల్, మహమ్మద్ పర్యవేక్షణలో కొనసాగింది.

పంటల లెక్క పక్కానేనా?

- జిల్లాలో నత్తనడకన సాగుతున్న క్రాప్ బుకింగ్
- కొనుగోళ్లకు సమయం దగ్గర పడుతున్న తేలని లెక్క
- ఇప్పటి వరకు 50 శాతమే క్రాప్‌బుకింగ్ పూర్తి
- క్షేత్రస్థాయికి వెళ్లకుండానే పంటల వివరాలు నమోదు
- తప్పుడు లెక్కలతో పంటల కొనుగోళ్ల పై తీవ్ర ప్రభావం
- అక్టోబరు 10 వరకు పూర్తి చేయాలంటూ ఆదేశాలు



తలమడుగు రైతు వేదికలో పంటల వివరాలను సేకరిస్తున్న అధికారులు

ఆదిలాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షాకాల సీజన్ ప్రారంభమై నాలుగు మాసాలు గడిచిపోతున్న జిల్లాలో క్రాప్ బుకింగ్ పూర్తి కావడం లేదంటున్నారు. ఇప్పటికే పత్తి, సోయా పంటలు చేతికి రావడంతో కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పంటల సాగు వివరాలు, దిగుబడుల అంచనాలు వేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పత్తి కొనుగోళ్లపై ఇటీవల జిల్లా కలెక్టర్ రాజార్షిషా వ్యవసాయ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్రాప్‌బుకింగ్ పూర్తికాక పోవడంతో అధికారుల తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా సాధారణ సాగు విస్తీర్ణం 5 లక్షల 80 వేలు కాగా ఇందులో అత్యధికంగా 4లక్షల 31వేల ఎకరాలలో పత్తి పంట సాగవుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే సోయా, కంది, మొక్కజోన్న, జోన్న, మినుము, పెసర, వర్షాధార పంటలు ఎక్కువగానే సాగవుతున్నాయి. పంటల సాగు ఆధారంగానే పంట కొనుగోళ్లను చేపడుతారు. అయితే క్షేత్ర స్థాయిలో పంట లెక్కలు సక్రమంగా లేక పోతే

మిగతా 6వ పేజీలో..

ఇంకా తేలని లెక్కలు

పంటల సాగు లెక్కలు తేలకపోవడంతో పంటల కొనుగోళ్లకు ఆటంకంగా మారుతుంది. రైతులు ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలను సాగు చేశారన్నది ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కల ఆధారంగానే రైతుల నుంచి మార్కెటింగ్ అధికారులు పంటలను కొనుగోలు చేసేందుకు అస్కారం ఉంటుంది. ప్రతిసారి దసరా పండుగ తర్వాత జిల్లాలో పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తారు. కాని ఇప్పటి వరకు పంట లెక్కల నమోదు పూర్తికాక పోవడంతో గందరగోళ పరిస్థితులకు దారి తీస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టాన్ని అంచనా వేసిన అధికారులు పంటల సాగు లెక్కలు వేయకుండానే అంచనాలు వేయడంతో రైతులు నష్టపోయే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటివరకు సుమారుగా 50 శాతం పంటల నమోదు పూర్తయినట్లు అధికారులు చెబుతున్న క్షేత్ర స్థాయిలో మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి.

ముసురేసింది

- జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- ముందుకు సాగని వ్యవసాయ పనులు



బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పారుతున్న వాగు

ఆదిలాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు వర్షం కురుస్తునే ఉంది. అత్యధికంగా బేల మండలం చప్రాలలో 24.8 మి.మీలు, ఉట్నూర్ 21.8 మి.మీలు, గాదిగూడలో 19.3 మి.మీలు, తలమడుగులో 18.0 మి.మీలు, బేలలో 17.5 మి.మీలు, తాంసిలో 16.8 మి.మీల అత్యధిక వర్షపాతం కురిసింది. దీంతో జిల్లా సగటు వర్షపాతం 11.0మి.మీలుగా నమోదైంది. ఏకదాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంటల పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి, సోయా పంటలు చేతికి రావడంతో పత్తి ఏరే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ముసురు వర్షాలకు సాగు పనులు ముందుకు సాగడం లేదని పేర్కొంటున్నారు. అధిక వర్షాలతో పంటల భూములు జౌకుపట్టి పోతున్నాయని దీంతో పంటల ఎదుగుదల, దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఇవే పరిస్థితులు మరికొన్నాళ్ల పాటు ఉంటే దిగుబడులపై ఆశలు వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా మారిన జనజీవనం

బజార్ హత్నూర్: మండలం అంతటా గురువారం ఉదయం నుంచి ఏకధాటిగా కురుస్తున్న ముసురు వీడటం లేదు. దీంతో ప్రజలు గ్రామాలకే పరిమితమయ్యారు. మూడు రోజులు మాత్రమే కొంత వరకు ఎండలతో వాతావరణం మారి వ్యవసాయ పనులు సాగాయి. మళ్లీ గురువారం ఉదయం నుంచే ఏకధాటి ముసురు వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారడంతో పనులను ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మారాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం పంటలకు నష్టం జరిగింది. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి బజార్ హత్నూర్‌లో ముత్యంపేట, జవహర్ నగర్, కొత్తపల్లి, చింతల సాంగ్వి, మోర్ఖండి వాగులు పొంగి వరద పారింది. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గురువారం సంత అంతంత మాత్రమే సాగింది. ముసురుతో పాటు చల్లని గాలులు వీచడంతో అందరూ ఇళ్లకే పరిమితమయ్యారు.

జోరు వానలోనూ ఆదివాసీల మహా పాదయాత్ర

- ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే వరకు ఉద్యమం చేపడుతాం
- లంబాడీలకు ఎస్టీ సర్టిఫికెట్ అందిస్తే ఎన్నికలను బహిష్కరిస్తాం
- తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గోడం గణేష్

7

పకడ్బందీగా ఆది కర్మయోగ అభియాన్

- కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్రసింగ్



జితేంద్రసింగ్‌ను సన్మానిస్తున్న ఆదివాసీ మహిళలు

నేరడిగొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆది కర్మయోగి అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్ర సింగ్ మండలంలోని ఆది కర్మ యోగ అభియాన్ కార్యక్రమం వివిధ గ్రామ పంచాయతీలో అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా లింగట్ల గ్రామ పంచాయతీలోని గొండుగూడా గ్రా మంలో వారిని గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. లింగట్ల రాజు రా, వెంకటపూర్ గ్రామ పంచాయతీలలో కార్యక్రమం అమలు గ్రామ అభివృద్ధి కార్యచరణ ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఆది కర్మయోగ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలన్నారు. గ్రామసభ, గ్రామ సోషల్ మ్యాపింగ్, నిరుద్యోగ యువత గుర్తింపు గ్రామ అభివృద్ధి వనరుల గుర్తింపు వంటి అంశాలను పరిశీలించి చాలా సంతృప్తి చెందారు. నోడల్ ఆఫీసర్ మరియు ఆది కర్మయోగి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి నిరుద్యోగుల యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే కర్మయోగి అభ్యాన్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఐదేళ్లలో 80 వేల కోట్లతో దేశంలోని లక్ష గ్రామాలను కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అదిలాబాద్ జిల్లాలో 150 గ్రామ పంచాయతీలను ఎంపిక చేయగా మండలంలోని 12 గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం అమలవుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్ ఏపీవో వసంత్ రావు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గుగ్లోత్ అంబారావు, మోతి లాల్, తానాజీ గ్రామస్థులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.



కేశవపట్నం గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏస్పీ అఖిల్ మహాజన్

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించం

- నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు
- సత్ప్రవర్తన కలిగితే రౌడీషీట్లు ఎత్తివేస్తాం
- ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి
- కేశవపట్నంలో తనిఖీలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఇచ్చోడ, సెప్టెంబరు, 25 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామంలో గురువారం ఉదయం ఏస్పీ ఆధ్వర్యంలో 160 మంది సిబ్బందితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నమోదైన రౌడి షీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించామని ఎలాంటి అసాంఘిక కార్యకాలాపాలలో పాల్గొనని వారిపై ఏడాది పాటు పరిశీలించి వారిపై ఉన్న కేసులను ఎత్తివేస్తామని గ్రామస్థులు ఏలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. కేశవపట్నంలో విద్యార్థులకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. తల్లిదండ్రులు యువత చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకపోయినా, ఆటోలు ఎక్కడబడితే అక్కడ నిలిపినా చర్యలుంటాయని హెచ్చరించారు. వాహనదారులకు వాహన పత్రాలతో పాటు లైసెన్స్, హెల్మెట్, సరైన నంబర్‌ప్లేట్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఆకతాయిలు జులాయిగా వాహనాలపై తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చినా.. వారిపైనా ప్రత్యేక చర్యలుంటాయన్నారు. పోషకులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని హెచ్చరించారు. కేశవపట్నం తనిఖీల్లో నంబరు ప్లేట్లు, వాహన పత్రాలు లేని 82 ద్విచక్రవాహనాలు, 18ఆటోలు, ఒక మ్యాక్సు వాహనాన్ని తాత్కాలికంగా స్వాధీన పరుచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేశవపట్నం గ్రామంలో గత 5 ఏళ్ల నంచి 90 కేసులు నమోదు అయ్యాయని ఇకనుంచి సన్మార్గంలో నడవలాని సూచించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై ఉన్న చాలన్ల రుసుంను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కాజల్ సింగ్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పొ తారం శ్రీనివాస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఉట్నూర్ సీఐ ప్రసాద్, ఎస్సైలు పురుషోత్తం, సాయన్న, శ్రీకాంత్, ఇమ్రాన్, రాధిక, పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

చీర కానుక లేకుండానే బతుకమ్మ సంబరాలు

- జిల్లాకు సరఫరాకాని బతుకమ్మ చీరలు
- అక్కా చెల్లెలకు తప్పని ఎదురు చూపులు

ఆదిలాబాద్; సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగకు అక్కాచెల్లెలకు అందించే చీరకానుకలు లేకుండానే అధికారులు వేడుకలను నిర్వహించడంపై జిల్లాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు అందించిన బతుకమ్మ చీరల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం కింద సంఘ సభ్యులకు రేవంతన్న కానుకగా చీరలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే నాలుగైదు రోజులుగా జిల్లాలో అధికారికంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారు. కాని ఇప్పటి వరకు జిల్లాకు చీరలు సరఫరా కాకపోవడంతో అధికారులు పంపిణీ పై చేతులేత్తేస్తున్నారు. యేడాదికి రెండు సార్లు మహిళ సంఘాల సభ్యులకు చీరలనుకానుకగా అందించాలని నిర్ణయించారు. దీంతో అధికారులు అర్హులైన మహిళల జాబితాను కూడా సిద్ధం చేశారు. దీంతో ప్రభుత్వం జిల్లాకు లక్షా 48వేల 52 చీరలను మంజూరు చేసింది. ఇందులో ఆరున్నర మీటర్ల చీరలు 79వేల 644 కాగా 9 గజాల చీరలు 41వేల 776 చీరలు అవసరమని అధికారులు గుర్తించారు. వీటిని భద్రపరిచేందుకు జిల్లావ్యాప్తంగా 10 గోదాములను కూడా గుర్తించి సిద్ధం చేశారు. అయిన ఇప్పటివరకు చీరకానుకలను ప్రభుత్వం సరఫరా చేయక పోవడంతో అక్కాచెల్లెలకు ఎదురు చూపులు తప్పడం లేదు. దీనిపై ప్రభుత్వం ఊసెత్తక పోవడంతో చీరలను ఎప్పుడు పంపిణీ చేస్తారనే దానిపై స్పష్టంగా చెప్పలేని పరిస్థితి కనిపిస్తుంది.

విద్యుత్ సరఫరాపై ఆరా

బోథ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఎంపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ చౌహన్ గురువారం మండలంలోని బాబెరా తండా గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో విద్యుత్ సరఫరాపై ఆరా తీశారు. విద్యుత్ శాఖ తరఫున ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులతో పేర్కొన్నారు. మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కైలాస్ టేకిడి శివాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి తిరిగి వస్తూ గ్రామస్థులతో సమావేశమయ్యారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



కుమ్మరి కుంటలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమ్మరికుంట గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ భూమిపూజ నిర్వహించారు. గురువారం కుమ్మరి కుంటకు చేరుకుని వర్షంలో సైతం కోలాం గిరిజనులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు.

ఏటీసీ పరిశీలన

ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ భవనాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భావించిన ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విద్యార్థి దశ నుంచి అందించి ఉద్యోగాలు కల్పించాలని భావించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ఏటీసీలను ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ నుంచి శనివారం ప్రారంభించిన సందర్భంగా ఏటీసీని పరిశీలించారు. ఏటీసీ పరిసరాలను పరిశుభ్రంగా చేసుకుని ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఐటీఐ ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఐటీఐ వర్క్‌షాప్, తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసండ్ల ప్రభాకర్, ఏక్బాల్, నిస్సార్, కొత్తపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మండలంలోని దంతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవల పై ఆరా తీశారు. గర్భిణులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని డెలివరి అయ్యే మహిళలను ముందస్తుగా గర్తించి ఆస్పత్రిలో చేర్పుకోవాలని డాక్టర్లకు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

మద్యం దుకాణాల కేటాయింపు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన దుకాణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎస్సీలకు 1, 4, 18, 21, 28 నంబర్లను దుకాణాలు, గౌడ కుల స్తులకు 25 నంబర్‌ను దుకా ణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించామని తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో తొమ్మిది దుకాణాలను ఎస్టీలకు కేటాయించినట్లు వెల్లడించారు.



డ్రా తీస్తున్న కలెక్టర్ రాజర్షి షా

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

ఉట్నూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వివిధ వ్యాపారాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తామని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం ఐటీడీఏ పరిధిలోని మలేబోరిగాం గ్రామంలో స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తరాకుల తయారీ కేంద్రాన్ని జేడీఎం నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంభన పొందేవిధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు పరుస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల, జేడీఎం నాగభూషణం సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తా

మానేసిన పిల్లలను బడిలో చేర్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం

బోథ్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో బడి మానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించేందుకు మహిళా సమాఖ్య సభ్యులతో పాటు సీసీలు కృషి చేయాలని వెలుగు ఏపీఎం రతన్ సింగ్ కోరారు. గురువారం మండల సమైక్య కార్యాలయంలో సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సిసి ప్రభుత్వం సూచించిన ప్రకారం పదిమంది బడి మానివేసిన వారిని వారి వారి క్లస్టర్లలో గుర్తించాలని కోరారు. బడి మానివేసిన పిల్లలకు పరీక్ష ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉంటే చిన్న సంఘాల నుండి నుండి అప్పుగా తీసుకొని ఫీజులు చెల్లించాలని సూచించారు.